# ప్రభాత సూర్యుడు
తెలుగు దినపత్రిక

RANGAREDDY, EDITION : 01, VOLUME : 61, EDITOR:CHERUKU UPENDAR, DATE : SUNDAY 25 JUNE 2023 PAGES:4, RATE: Rs.5/-

రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 61, ఎడిటర్ : చెరుకు ఉపేందర్ తేదీ : ఆదివారం 25 జూన్ 2023 పేజీలు : 4 వెల : 5/-


## త్వరలో ఢిల్లీకి షర్మిల!..
## కాంగ్రెస్ ముఖ్యనేతలతో భేటీ



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

వైఎస్సార్‌టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల తన పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేయబోతున్నారంటూ జోరుగా ఊహాగానాలు, ప్రచారం జరుగుతున్న వేళ ఇందుకు ఊతమిచ్చేలా కీలక పరి ణామం చోటు చేసుకుంది. రెండు

మిగతా 2లో...

## ఆ రెండు పార్టీలు
## రాజీయేనా..!

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు



బీజేపీని ఓడించడానికి కలవాల్సింది పార్టీలు కాదని.. ప్రజలని విపక్షాల సమావేశానికి హాజరవడంపై ఢిల్లీలో మీడియా ప్రతినిధులు ప్రశ్నించనప్పుడు కేటీఆర్ ప్రకటించారు. గెలవాల్సింది పార్టీలు కాదు.. ప్రజలు అని కేసీఆర్ బహిరంగసభల్లో చెప్పినట్లే కేటీఆర్ చెప్పారు. దేశంలో మూడో ప్రత్యామ్నాయం అవసరం ఉందని.. ఫెడరల్ ఫ్రంట్ పెడతానని దేశవ్యాప్తంగా తిరిగిన నేత కేసీఆర్. పార్టీలన్నీ కలిసి రాకపోవడంతో బీజేపీకు ప్రత్యామ్నాయంగా మరో వేదిక ఉండాలని తన పార్టీ పేరుతో భారత రాష్ట్ర సమితిగా మార్చేశారు. కానీ ఇప్పుడు

మిగతా 2లో...



## భారత్ క్రికెట్ చరిత్రలో...
# మరుపురాని జ్ఞాపకం

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

- 1983లో క్రికెట్ వరల్డ్ కప్ గెలిచిన భారత్
- తొలి ప్రపంచకప్ సాధించి నేటికి 40 ఏళ్లు

జూన్ 25, 1983.. భారత క్రికెట్ చరిత్రలో ఈ తేదీ ఒక సంచలనం. భారత క్రికెట్ అభిమానులకు ఒక మరుపురాని జ్ఞాపకం. సరిగ్గా ఇదే తేదీన 40 ఏళ్ల కిందట కపిల్ దేవ్ సారథ్యంలోని భారత క్రికెట్ జట్టు లార్డ్స్ మైదానంలో ఒక అద్భుతాన్ని ఆవిష్కరించింది. అభేద్యమైన వెస్టిండీస్ జట్టును ఫైనల్‌లో మట్టికరిపించి.. ప్రపంచకప్‌ను ఒడిసిపట్టింది. మొట్టమొదటి విశ్వ క్రికెట్ కిరీటాన్ని స్వదేశానికి సగర్వంగా తీసుకొచ్చింది. 40 వసంతాల కిందటి ఈ అద్భుత విజయమే.. భారత క్రికెట్‌ను సమూలంగా మార్చివేసిందని చెప్పవచ్చు. ఈ ప్రపంచకప్ విజయం ప్రపంచ క్రికెట్‌లో భారతదేశ ఉనికిని బలంగా చాటింది. భారత క్రికెట్ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడిన ఘట్టమిది. ఎలాంటి అంచనాలు లేకుండానే ఇంగ్లండ్ గడ్డపై అడుగుపెట్టిన కపిల్ సేన అద్భుతమైన ఆటతీరుతో 17 రోజుల్లో చరిత్రను తిరగరాసి జగజ్జేతగా నిలిచింది. ఆ విజయంతోనే దేశంలో క్రికెట్ దశ మారి యువతను క్రికెట్ బ్యాట్ వైపు మళ్లేలా చేసింది. 1975లో జరిగిన తొలి

మిగతా 2లో...

## 30 నుంచి పోడు భూముల
## పట్టాల పంపిణీ
### సీఎం కేసీఆర్ కీలక నిర్ణయం

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు



సీఎం కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలో ఈ నెల 30 నుంచి పోడు భూముల పట్టాల పంపిణీ చేస్తామని ప్రకటించారు. అసిఫాబాద్ జిల్లా లో కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. పోడు భూములకు పట్టాలు పంపిణీ చేయాలంటూ మంత్రులు, ఎమ్మెల్యేలకు కేసీఆర్ ఆదేశాలిచ్చారు. ఎట్టకేలకు ఎన్నో సంవత్సరాలుగా పోడు భూముల్లో సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు పంపిణీ చేసేందుకు రంగం సిద్ధమవుతోంది. సంవత్సరాలుగా పోడు

మిగతా 2లో...

## ఈటల, కోమటిరెడ్డిలకు
## హైకమాండ్ పిలుపు

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు



తెలంగాణ బీజేపీలో సీనియర్ల అసంతృప్తిని తగ్గించేందుకు హైకమాండ్ చర్యలు ప్రారంభించింది. ఇటీవల పార్టీ కార్యక్రమాల్లోనూ పెద్దగా పాల్గొనకుండా మౌనం పాటిస్తున్న సీనియర్ నేతలుఈటల రాజేందర్, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలను ఢిల్లీకి రావాలని పిలిచింది. వీరిద్దరూ గత కొద్ది రోజులుగా ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారని పార్టీ మారే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. దీంతో హైకమాండ్ వారిని పిలిచి మాట్లాడాలని నిర్ణయించుకుంది. తెలంగాణ బీజేపీలో గందరగోళం కొనసాగుతోంది. అగ్రనేతల పర్యటనలు వాయిదా పడటం.. పార్టీల్లో చేరికలు లేకపోవడం.. కాంగ్రెస్ పుంజుకుంటుందన్న ప్రచారంతో ఎక్కువ మంది సీనియర్లు సైలెంట్ అవుతున్నారు. పార్టీ కార్యక్రమాల్లోనూ పెద్దగా పాల్గొనడం లేదు. బీజేపీ 9 ఏళ్ల పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా ఇంటింటికీ బీజేపీ పేరుతో ప్రజల్లోకి వెళ్లారు బీజేపీ నేతలు గురువారం ఒక్కరోజే 35

మిగతా 2లో...

## దేశంలో
## కొత్త విద్యుత్ ఛార్జీలు

న్యూఢిల్లీ- ప్రభాత సూర్యుడు



త్వరలోనే దేశంలో కొత్త విద్యుత్ ఛార్జీలు అమల్లోకి రాబోతున్నాయి. వీటి ప్రకారం పగటి పూట విద్యుత్ ఛార్జీలు 20 శాతం మేర తగ్గనుంచగా.. రాత్రిపూట 20 శాతం మేర విద్యుత్ ఛార్జీలు పెరగనున్నట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన కొత్త విద్యుత్ నియమాలను కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. విద్యుత్ వినియోగాన్ని సమతౌల్యం చేయడానికి వాడుక సమయాన్ని పీక్ అవర్స్, టైమ్ ఆఫ్ డే గా విభజిస్తారు. టైమ్ ఆఫ్ డేలో వినియోగం తక్కువ ఉంటుంది కాబట్టి ఆ సమయంలో వాడే విద్యుత్తుకు తక్కువ రుసుం వసూలు చేయాలని కేంద్రం పేర్కొంది. ఎలాంటి వినియోగదారులకు ఎప్పటి నుంచి ఈ నిబంధనను వర్తింపజేయాలో ఇందులో

మిగతా 2లో...




# ఆ రెండు పార్టీలు రాజీయేనా..!

(మొదటిపేజీ తరువాయి)

బీజేపీపై యుద్ధానికి ఇతర పార్టీలతో కలిసేందుకు బీఆర్ఎస్ సిద్ధంగా లేదు. పార్టీలు కాదు ప్రజలు కలవాలని అంటున్నారు. ప్రస్తుత పరిస్థితి చూస్తూంటే..కేసీఆర్ బీజేపీతో రాజీపడిపోయారని ఎక్కువ మంది నమ్ముతారు. జాతీయ స్థాయిలో బీజేపీకి వ్యతిరేకంగా పార్టీలు వివిధ అంశాలపై పోరాడుతున్నాయి. అందులో ఢిల్లీ ప్రభుత్వ అధికారాలను తగ్గించేందుకు కేంద్రం తీసుకు వచ్చిన ఆర్డినెన్స్ కూడా ఒకటి. కేజ్రీవాల్ హైదరాబాద్ వచ్చి అడిగితే.. ఆర్డినెన్స్ కు వ్యతిరేకంగా కేసఆర్ వ్యాఖ్యలు చేశారు. కానీ పార్లమెంట్ లో వ్యతిరేకంగా ఓటేస్తామని ప్రకటించలేదు. బీజేపీని ఓడించడమే లక్ష్యంగా బీజేపీపై యుద్ధం ప్రకటించిన కేసీఆర్ ఈ విషయంలో ఆ పార్టీలతో కలవకపోవడం ఆశ్చర్యకరంగా మారింది. తెలంగాణలో కాంగ్రెస్ తమకు ప్రత్యర్థి కాబట్టి ఆ పార్టీతో కలిసి పని చేయమని ..బీఆర్ఎస్ నేతలు వాదించవచ్చు కానీ.. గతంలో రాహుల్ గాంధీపై అనర్హతా వేటు వేసినప్పుడు.. కాంగ్రెస్ పార్టీ తరపున నిర్వహించిన సమావేశాల్లో బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు. ఇప్పటికే జాతీయ నేతలు.. ఇతర ప్రాంతీయ పార్టీల నేతలు కేసీఆర్ ను పరిగణనలోకి తీసుకోవడం లేదు. గతంలో పట్నా వెళ్లి మరీ కేసీఆర్.. నితీష్ ను కలిశారు. కానీ ఈ సారి మాత్రం నితీష్ ను కలిసేందుకు కేసీఆర్ ఆసక్తి చూపించడం లేదు. కర్ణాటక సీఎం సిద్ధరామయ్య ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన కార్యక్రమానికి కేసీఆర్ కు ఆహ్వానం కూడా అందలేదు. అంతకు ముందు స్టాలిన్ పుట్టిన రోజు వేడుకలకూ కేసీఆర్‌కు ఆహ్వానం అందలేదు. కేసీఆర్ తరపున జాతీయ రాజకీయ వ్యవహారాలు చక్కబెట్టడంలో కేసీఆర్ కుమార్తె కవిత ముందు ఉంటారు. జాతీయ స్థాయి అంశాలకు సంబంధించి కీలక ప్రకటనలు చేస్తూ ఉంటారు. పార్టీ స్పందన తెలియచేస్తూ ఉంటారు. ఇప్పుడు కవిత కూడా మాట్లాడటం లేదు. దీంతో కేసీఆర్ బీజేపీకి వ్యతిరేకంగా వెళ్లడానికి ఏ మాత్రం సిద్ధం లేరన్న అభిప్రాయానికి వస్తున్నారు. నిజానికి కేసీఆర్ ఇప్పుడు బీజేపీపై వ్యతిరేక వ్యాఖ్యలు చేయకుండా.. యుద్ధం ప్రకటించకుండా ఉండటం బీజేపతో పాటు బీఆర్ఎస్‌కూ నష్టమే. ఎందుకంటే.. రెండు పార్టీల మధ్య ఉద్రిక్తత సడలిపోవడంతో రెండు పార్టీలు ఒక్కటేనన్నప్రచారం ఊపందుకుంటోంది. ఇది కాంగ్రెస్ పార్టీకి మేలు చేస్తోంది. కర్ణాటకలో వచ్చిన గెలుపుతో కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో పుంజుకుంటోంది. ఇదే సమయంలో బీఆర్ఎస్, బీజేపీ ఒకటేనన్న ప్రచారంతో నేతలంతా పోలోమని కాంగ్రెస్ వైపు చూస్తున్నారు. దీని వల్ల తెలంగాణలో ముఖాముఖి పోరు జరుగుతుంది. అంటే బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ పోరాటం జరుగుతుంది. దీని వల్ల ఎక్కువ నష్టపోయేది..అధికారానికి ముప్పు ఏర్పడేది బీఆర్ఎస్ పార్టీకే. బీజేపీ పై బీఆర్ఎస్ ముద్ర పడితే.. ప్రభుత్వ వ్యతిరేక ఓట్లన్నీ కన్సాలిడేట్ అవుతాయి. ఓట్లు చీలిపోతే బీఆర్ఎస్ విజయానికి ఢోకా ఉండదు. కానీ తెలంగాణలో జరుగుతోంది మాత్రం వేరే

# 30 నుంచి పోడు భూముల పట్టాల పంపిణీ

(మొదటిపేజీ తరువాయి)

భూముల కోసం ఎదురుచూస్తున్న రైతుల కల నెరవేరనుంది. ఈ మేరకు ఎంపికైన లబ్ధిదారుల్లో హర్షం వ్యక్తం అవుతోంది. అయితే గిరిజనులకే మొదటి ప్రాధాన్యత కింద పోడు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది.ఇందులో భాగంగా వచ్చిన దరఖాస్తుల్లోంచి గిరిజనులకు పోడు పట్టాలు ఇచ్చేందుకు చర్యలు చేపడుతున్నారు. ఇంతకాలం తమ భూములకు పట్టాలు ఇస్తామని భావించి పోడు వ్యవసాయం చేస్తున్న గిరిజనేతరులు అయోమయంలో పడ్డారు. తాతల, తండ్రుల నుంచి భూమిని సాగు చేసుకుంటున్న తమకు హక్కు పత్రాలు వచ్చే అవకాశాలు సన్నగిల్లుతున్నాయని గిరిజనేతరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భూమినే నమ్ముకుని గిరిజనులతో మమేకమై జీవిస్తున్న తమకు అన్యాయం చేయవద్దని తాము సాగు చేసుకుంటున్న భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని గిరిజనేతరులు కోరుతున్నారు. ఆయా జిల్లాలోని పరిధిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తూనే అభయారణ్య భూములు, రెవెన్యూ భూములను మినహాయిస్తూ ఇతర భూములను రైతులకు ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# జూలై 3 వరకు 36 రైళ్లు రద్దు

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

ట్రాక్ మరమ్మతులు, నిర్వహణ పనుల కారణంగా దక్షిణ మధ్య రైల్వే (రాఅఖీ) 36 రైళ్లను రద్దుచేసింది. ఈ నెల 25 (ఆదివారం) నుంచి జూలై 3 వరకు ఈ రైళ్లను రద్దు చేసినట్లు తెలిపింది. వీటిలో కొన్నిటిని ఒక్కోరోజు, మరికొన్ని అన్ని రోజులు రద్దుచేసినట్లు అధికారులు వెల్లడించారు. మేడ్చల్-సికింద్రాబాద్ మధ్య నడిచే రైళ్లను జూన్ 25, 26 తేదీల్లో, కాచిగూడ నుంచి రాయచూర్, మహబూబ్‌నగర్ వెళ్లే రైళ్లను జూన్ 26 (సోమవారం)న రద్దు చేసినట్లు పేర్కొన్నారు.ఇక కరీంనగర్ నుంచి నిజామాబాద్, సిర్పూరు టౌన్ మధ్య నడిచే రైళ్లను జూన్ 26 నుంచి జూలై 3 వరకు, కాజీపేట నుంచి డోర్నకల్, భద్రాచలం-విజయవాడ, సికింద్రాబాద్ నుంచి వికారాబాద్, వరంగల్ ప్యాసెంజర్ రైళ్లను ఈ నెల 26 నుంచి వచ్చే నెల 2వ తేదీ వరకు రద్దు చేస్తున్నట్టు ప్రకటించారు. వీటితోపాటు హైదరాబాద్-లింగంపల్లి-చందానగర్-ఫలక్‌నుమా-రామచంద్రాపురం మధ్య తిరిగే ఎంఎంటీఎస్ రైళ్లను కూడా రద్దు చేస్తున్నట్లు వెల్లడించారు.కాజీపేట-డోర్నకల్ డోర్నకల్-కాజీపేట, డోర్నకల్-విజయవాడ-డోర్నకల్, భద్రాచలం- విజయవాడ-భద్రాచలంతో పాటు పలు రైళ్లు రద్దు కానున్నాయి.

## భారత్ క్రికెట్ చరిత్రలో..

# మరుపురాని జ్ఞాపకం

(మొదటిపేజీ తరువాయి)

ప్రపంచకప్‌లో భారత్ 3 మ్యాచ్‌లలో ఒకటే, అదీ ఎవరూ పట్టించుకోని ఈస్ట్ ఆఫ్రికాపై గెలిచింది. తరువాత 1979లో జరిగిన రెండో ప్రపంచకప్‌లో ఆ విజయం కూడా దక్కకుండా ఇంటి బాట పట్టింది. వరల్డ్‌కప్‌లు మినహాయించి అప్పటి వరకు కేవలం 10 వన్డే సిరీస్‌లే ఆడిన భారత్ సొంతగడ్డపై 2 మాత్రమే గెలిచి, మిగతా 8 ఓడింది. ఇలాంటి నేపథ్యంతో బరిలోకి దిగిన 1983 ప్రపంచకప్‌లో అడుగుపెట్టింది. కపిల్‌దేవ్ బృందంపై ఎలాంటి అంచనాలు లేవు. అయితే అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తారనే సామెతనే నిజం చేస్తూ, అందరి లెక్కలను తలకిందులు చేస్తూ తుదిపోరుకు భారత్ అర్హత సాధించింది. అప్పటికే రెండుసార్లు ప్రపంచకప్ నెగ్గి జోరుమీదున్న వెస్టిండీస్‌తో భారత జట్టు తొలి మ్యాచ్ ఆడాల్సి వచ్చింది. మైదానంలో దిగాక కపిల్ డెవిల్స్ విశ్వరూపం ప్రదర్శించింది. అప్పటి వరకు తూర్పుఆఫ్రికా వంటి చిన్న జట్టుపై తప్ప ప్రపంచకప్‌లో ఒక్క మ్యాచ్ కూడా నెగ్గని భారత్.. వెస్టిండీస్‌పై ఘనవిజయం సాధించడం మన జట్టులో ఆత్మవిశ్వాసాన్ని పెంచింది. రెండో మ్యాచ్‌లో జింబాబ్వేను ఓడించిన కపిల్ సేన తర్వాతి రెండు మ్యాచ్‌ల్లో ఆస్ట్రేలియా, వెస్టిండీస్ చేతిలో ఘోర పరాజయం పాలైంది. అయినా వెరవక ఆ తరువాత జింబాబ్వేపై అద్భుత విజయం సాధించింది. 17 పరుగులకే 5 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయిన జట్టును కపిల్ దేవ్ 138 బంతుల్లో 175 నాటౌట్; 16 ఫోర్లు, 6 సిక్సర్లు కొట్టి ఒంటి చేత్తో ఒడ్డున పడేశాడు. ఆ గెలుపుతో స్ఫూర్తి పొందిన భారత్.. చివరి లీగ్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియాను చిత్తుచేసి సెమీఫైనల్లో అడుగుపెట్టింది. సెమీస్‌లో ఇంగ్లండ్‌ను ఓడించి తొలిసారి వరల్డ్ కప్ లో ఫైనల్ కు చేరింది టీమ్ఇండియా. జూన్ 25న జరిగిన ఫైనల్లో అద్భుతాన్ని ఆవిష్కరించింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన కపిల్ సేన ప్రత్యర్థి ముందు స్వల్ప లక్ష్యాన్నే ఉంచినా స్ఫూర్తిదాయక బౌలింగ్‌కు తోడు కపిల్ ఫీల్డింగ్ విన్యాసాలతో విశ్వవిజేతగా నిలిచింది. విండీస్ దిగ్గజం వివియన్ రిచర్డ్స్ ఇచ్చిన క్యాచ్‌ను దాదాపు 20 అడుగుల దూరం వెనక్కి పరిగెడుతూ కపిల్ దేవ్ అందుకోవడంతో స్టేడియం మారుమోగిపోయింది. ముందుగా బ్యాటింగ్ చేసి 183 పరుగులకే కుప్పకూలడంతో ఇక ఆశలు లేకపోయాయి. కానీ కపిల్ డెవిల్స్ మాత్రం తమపై నమ్మకం కోల్పోలేదు. తమ సర్వశక్తులూ ఒడ్డి వెస్టిండీస్ జట్టును 140 పరుగులకే ఆలౌట్ చేసింది. 43 పరుగుల తేడాతో మ్యాచ్ గెలిచి విశ్వవిజేతగా నిలిచిన క్షణాన లార్డ్స్ మైదానం భారత అభిమానుల హోరుతో ఊగిపోయింది.

## త్వరలో ఢిల్లీకి షర్మిల!..

# కాంగ్రెస్ ముఖ్యనేతలతో భేటీ

(మొదటిపేజీ తరువాయి)

రోజుల్లో షర్మిల ఢిల్లీకి వెళ్తున్నారనే సమాచారం ఒక్కసారిగా గుప్పుమంది . ఈ పర్యటనలో ఆమె కాంగ్రెస్ ముఖ్యనేతలతో భేటీ అవుతారని ప్రచారం జరుగుతోంది. కాగా వైఎస్ షర్మిల ఇప్పటికే కార్ణటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో పలుమార్లు భేటీ అయిన విషయం తెలిసిందే.డీకేతో భేటీ అయిన మరుసటి రోజే వైఎస్ఆర్టీపీని కాంగ్రెస్‌లో విలీనం చేసే అంశంపై కాంగ్రెస్ అధిష్ఠానం, షర్మిల మధ్య చర్చలు జరిగినట్లుగా వార్తలు గుప్పుమన్న విషయం తెలిసిందే. ఏపీలో షర్మిల సేవలను వాడుకునేందుకు వీలుగా వైఎస్ఆర్టీపీని కాంగ్రెస్‌లో విలీనం చేయాలంటూ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ప్రతిపాదించారని.. విలీనానికి షర్మిల ఇష్టపడలేదనే వార్తలు వచ్చాయి. విలీనం లేదా పొత్తు ప్రతిపాదనలపై అటు హైకమాండ్, ఇటు షర్మిలకు మధ్య సమన్వయకర్తగా శివకుమార్ వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. కాగా, మర్యాదపూర్వకంగానే ఈ భేటీ జరిగిందని షర్మిల చెప్పారు. కాగా ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్‌కు పూర్వవైభవం సాధించే దిశగా వీరిద్దరి మధ్య కీలక చర్చలు జరిగాయని పరిశీలకులు భావిస్తున్నారు. ఏపీ కాంగ్రెస్‌లో క్రియాశీలక పాత్ర పోషించేందుకు షర్మిల అంగీకరిస్తే, ప్రస్తుతం వైఎస్ఆర్టీపీలో ఉన్న చాలా మంది నేతలు మళ్లీ సొంతగూటికి వచ్చే అవకాశాలు లేకపోలేదని భావిస్తున్నారు.

**తెలంగాణలో భవిష్యత్ అంటున్న షర్మిల**

షర్మిలను పార్టీలో చేర్చుకుని పొగొట్టుకున్న చోటే వెతుక్కోవాలని హస్తం పార్టీ తలపిస్తోంది. కానీ షర్మిల మాత్రం తన భవిష్యత్తు తెలంగాణతోనేనని ఇదివరకే కుండబద్దలుకొట్టినట్టు చెప్పారు. తన చివరి శ్వాస వరకూ తెలంగాణ బిడ్డగా.. తెలంగాణ కోసం పోరాడుతూనే ఉంటానన్నారు. ఊహాజనిత కథలు కల్పిస్తూ తనకు, తెలంగాణ ప్రజలకు మధ్య అగాథాన్ని సృష్టించే విఫలయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. పనిలేని.. పసలేని దార్శనికులకు తాను చెప్పేది ఒకటేనని, తన రాజకీయ భవితపైన పెట్టే దృష్టిని.. సమయాన్ని కేసీఆర్ పాలనపైన పెట్టాలన్నారు. కేసీఆర్ పాలనలో సర్వనాశనమైపోతున్న తెలంగాణ భవితపైన దృష్టి పెట్టాలని, కేసీఆర్ కుటుంబ అవినీతిని ఎండగట్టాలని సూచించారు. షర్మిల కాంగ్రెస్‌లో చేరితే.. ఆమె సేవలను ఏపీలో వినియోగించుకుంటామంటూ ఆ పార్టీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలను ఖండించారు.

**ఏపీలో పునర్వైభవం కోసం కాంగ్రెస్ తాపత్రయం..**

ఏపీ పూర్వవైభవం కోసం కాంగ్రెస్ పార్టీ పాకులాడుతోంది. పీసీసీ నేతలను మార్చినప్పటికీ ఆ పార్టీకి ఆశించిన ఫలితాలు రావడం లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత మొదటిసారిగా రఘువీరారెడ్డి ఆ తర్వాత శైలజానాథ్ పీసీసీ బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం గిడుగురాజు రుద్రరాజు చేతిలో ఏపీ కాంగ్రెస్ పగ్గాలున్నాయి. రుద్రరాజు బాధ్యతలు తీసుకున్నప్పటికీ కాంగ్రెస్ పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో వైఎస్ఆర్టీపీ అధినేత షర్మిల ను కాంగ్రెస్ చేర్చుకుని పూర్వవైభవం తేవాలని ఆ పార్టీ నేతలు ఆరాటపడుతున్నట్లు వార్తలు వస్తున్నాయి.

# దేశంలో కొత్త విద్యుత్ ఛార్జీలు

(మొదటిపేజీ తరువాయి

పూర్తిగా వివరించింది. పది కిలో వాట్లకు మించి డిమాండ్ ఉన్న వాణిజ్య, పారిశ్రామిక వినియోగదారులకు 2024 ఏప్రిల్ ఒకటవ తేదీ లోపు టైమ్ ఆఫ్ డే టారిఫ్ అమలు చేయాలని స్పష్టం చేసింది. వ్యవసాయ దారులు మినహా ఇతర వినియోగదారుల అందరికీ ఈ నిబంధనను 2025 ఏప్రిల్ 1వ తేదీలోపు వర్తింపజేయాలని పేర్కొంది. ఏడాది తర్వాత వ్యవసాయ రంగం మినహా, మిగతా అన్ని రంగాల విద్యుత్ వినియోగదారులకు ఈ నియమాన్ని వర్తింపజేయనున్నట్లు వెల్లడించింది. సౌర విద్యుత్ చౌకని, సోలార్ విద్యుత్ ఉత్పత్తి అయ్యే పగటి సమయాల్లో విద్యుత్ ఛార్జీలు తక్కువగా ఉంటాయని తెలుస్తోంది. తద్వారా వినియోగదారులకు ప్రయోజనం చేకూరుతుందని కేంద్ర విద్యుత్ మంత్రి ఆర్కే సింగ్ తెలిపారు. సౌర శక్తి అందుబాటులో లేని రాత్రి సమయాల్లో థర్మల్, హైడ్రో, గ్యాస్ ఆధారిత ప్లాంట్ల ద్వారా విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందని వెల్లడించారు. సౌర విద్యుత్ ఉత్పత్తి కంటే వాటి ఖర్చులు ఎక్కువగా ఉంటాయని చెప్పారు. ఈక్రమంలోనే రాత్రి వేళ విద్యుత్ ఛార్జీలను ఇది ప్రతిబింబిస్తుందని అన్నారు. 2030 నాటికి శిలజాయేతర ఇధనాల శక్తి సామర్థ్యాన్ని 35 శాతం చేరేందుకు ఈ విధఆనం సహాయ పడుతుందని కేంద్ర విద్యుత్ మంత్రి ఆర్కే సింగ్ తెలిపారు. అలాగే 2070 నాటికి సున్నా ఉద్గారాల లక్ష్యానికి అనుగుణంగా ఈ దిశగా చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు. కాగా కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్న ఈ విధానం వల్ల సోలార్ విద్యుత్ వ్యవస్థ ఉన్న వినియోగదారులకు మేలు జరగనుంది. అలాగే పగటి పూట వినియోగించే విద్యుత్ కు తక్కువ ఛార్జీలు, రాత్రి వేళ వినియోగించే లైట్లు, ఫ్యానులు, ఏసీలు వంటి వాటికి ఎక్కువ విద్యుత్ ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే దేశంలోని పలు రాష్ట్రాల్లో స్మార్ట్ ప్రీ పెయిడ్ మీటర్లు ఏర్పాటు చేస్తున్నాయి. వినియోగదారులు విద్యుత్ వాడకం, తమ ఖాతాలో ఉన్న బ్యాలెన్స్ ను రోజువారీగా మొబైల్ ఫోన్లలో చెక్ చేసుకునే వీలును కల్పించేందుకు కేంద్ర విద్యుత్ శాఖ నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన విద్యుత్తు వినియోగదారుల హక్కులను సవరిస్తూ.. గురువారం కొత్త నోటిఫికేషన్ జారీ చేసింది. దీని ప్రకారం డిస్కంలు అన్ని రకాల స్మార్ట్ మీటర్లను ప్రతిరోజూ కనీసం ఒక్కసారైనా రిమోట్ విధానంలో పరిశీలించాలి. స్మార్ట్ ప్రీ పెయిడ్ మీటర్ వినియోగదారులకు వారి విద్యుతు వాడకానికి సంబంధించిన సమాచారాన్ని వెబ్ సైట్ లేదా మొబైల్ యాప్ లేదా ఎస్ఎంఎస్ ల ద్వారా అందుబాటులో ఉంచాలి. ఎప్పటికప్పుడు వారు తాము వాడిన యూనిట్లు, దానికి అయిన ఖర్చు, మిగిలిన నగదు నిల్వను తనిఖీ చేసుకోవడానికి వీలు కల్పించాలని విద్యుత్తు శాఖ పేర్కొంది.

## ఈటల, కోమటిరెడ్డిలకు

# హైకమాండ్ పిలుపు

(మొదటిపేజీ తరువాయి)

లక్షల కుటుంబాలన కలవాలనుకున్నారు. పోలింగ్ బూత్ అధ్యక్షుడి మొదలు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుల వరకు ప్రతి ఒక్కరూ తమ తమ నియోజకవర్గాల్లో ప్రజలను కలస్తున్నారు. కానీ సీనియర్ నేతలు మాత్రం దూరంగా ఉన్నారు. ఎమ్మెల్యే ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తమ నియోజకవర్గాల్లో ఇంటింటికి బీజేపీ కార్యక్రమాన్ని చేపట్టలేదు. అలాగే మరికొంత మంది కీలక నేతలు కూడా అంతే అసంతృప్తితో ఉన్నారు. యెన్నం శ్రీనివాసరెడ్డి, జిట్టా బాలకృష్ణారెడ్డి వంటి వారు కూడా దూరంగా ఉన్నారు. వీరు ఇన్ యాక్టివ్ కావడంతో బీజేపీ హైకమాండ్ ఆరా తీసినట్లుగా తెలుస్తోంది. ప్రధాని మోదీ పాలనా విజయాలపై చేపట్టిన కార్యక్రమం కాబట్టి అందరూ పాల్గొంటారని అనుకున్నారు. కానీ పార్టీ మారుతారని ప్రచారం జరుగుతున్న వారే పాల్గొనకపోవడంతో తెలంగాణ బీజేపీ గురించి ఢిల్లీ అగ్రనేతలు ఆరా తీస్తున్నట్లుగా చెబుతున్నారు. ఈటల రాజేందర్ కొంత కాలగా బీజేపీ హైకమాండ్ పై అసంతృప్తిగా ఉన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.. బీఆర్ఎస్ ను ఓడించే పార్టీ బీజేపీనేనని నమ్మి పార్టీలో చేరారు.కానీ ఇప్పుడు రెండు పార్టీల మధ్య ఏదో జరుగుతోందన్న భావనలో ఉన్నారు. అదే సమయంలో రాజగోపాల్ రెడ్డి సోదరుడు వెంకట్ రెడ్డి కాంగ్రెస్ లోనే ఉండనున్నారు. రాజగోపాల్ రెడ్డి మళ్లీ కాంగ్రెస్ లోకి వస్తారని ఆయన చెబుతున్నారు. మరో ?పు తెలంగాణ బీజేపీపై హైకమాండ్ దృష్టి సారించలేకపోతోంది. అగ్రనేతల పర్యటనలు రద్దు అవుతున్నాయి. అదే సమయంలో పార్టీ నేతల్లో ఏర్పడిన అసంతృప్తిని తగ్గించడానికి ఎలాంటి ప్రయత్నాలు చేయడం లేదు. తాజాగా ఈటల , రాజగోపాల్ రెడ్డి ఢిల్లీ చర్చలతో పరిస్థితి సద్దుమణుగుతుందేమో చూడాల్సి ఉంది.

# విస్తరించిన రుతుపవనాలు



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

నైరుతి రుతుపవనాలు తెలంగాణ రాష్ట్రంలోని మరి కొన్ని భాగాలకు (నిజామాబాద్ వరకు) విస్తరించాయని హైదరాబాద్ లోని వాతావరణ కేంద్రం అధికారులు శుక్రవారం (జూన్ 23) ఓ ప్రకటనలో తెలిపారు. రాగల 1-2 రోజుల్లో తెలంగాణలో అంతటా నైరుతి రుతుపవనాలు విస్తరించే అవకాశం ఉందని చెప్పారు. ఈ రోజు ఆవర్తనం వాయువ్య బంగాళాఖాతం, పరిసరాలలోని ఒడిశా - పశ్చిమ బెంగాల్ తీరాలకు దగ్గరలో సగటు సముద్ర మట్టం నుండి 7.6 కిలో మీటర్ల వరకు కొనసాగుతూ ఎత్తుకి వెళ్లే కొద్దీ నైరుతి దిశగా కొనసాగుతుందని వివరించారు. ఈ వాతావరణ పరిస్థితుల వల్ల రాగల 3 రోజులకు తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు ఈ రోజు చాలా చోట్ల, రేపు, ఎల్లుండి అనేక చోట్ల కురిసే అవకాశం ఉంది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు అక్కడక్కడ వచ్చే అవకాశం ఉంది. ఈ రోజు భారీ వర్షాలు రాష్ట్రంలో అక్కడక్కడ వచ్చే అవకాశం ఉంది. రేపు, ఎల్లుండి భారీ నుండి అతి భారీ వర్షాలు అక్కడక్కడ వచ్చే అవకాశం ఉంది. ఈ రోజు ఉత్తర తెలంగాణ జిల్లాలు, నల్గొండ, సూర్యాపేట, సిద్దిపేట, రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. రేపు ఎల్లుండి భారీ నుండి అతి భారీ వర్షాలు ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వచ్చే అవకాశం ఉంది.“ఆకాశం పాక్షికంగా మేఘావృతంగా ఉంటుంది. సాయంత్రం లేదా రాత్రి సమయంలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉంది. గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు వరుసగా 39 డిగ్రీలు, 27 డిగ్రీలుగా ఉండే అవకాశం ఉంది. ఉపరితల గాలులు పశ్చిమ దిశ నుంచి గాలి వేగం గంటకు 6 నుంచి 10 కిలో మీటర్ల వేగంతో వీచే అవకాశం ఉంది” అని వెదర్ బులెటిన్ లో పేర్కొ?న్నారు. నిన్న గరిష్ఠ ఉష్ణోగ్రత 35 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 24 డిగ్రీలుగా నమోదైంది. గాలిలో తేమ 68 శాతంగా నమోదైంది.నైరుతి రుతు పవనాలు ఆంధ్రప్రదేశ్ అంతటా విస్తరించినట్లు అమరావతి వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. ఉత్తర కోస్తా, దక్షిణ ఒడిశాకు ఆనుకుని బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం.. రుతుపవనాలు వేగంగా విస్తరించడానికి సాయపడినట్లుగా అధికారులు అంచనా వేశారు. అటు ఉపరితల ఆవర్తనం, ఇటు రుతుపవనాల ప్రభావంతో నేడు, రేపు ఏపీ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ అధికారులు అంచనా వేశారు. పశ్చిమగోదావరి, కోనసీమ, ఎన్టీఆర్, గుంటూరు, ఏలూరు, కృష్ణా, పల్నాడు, కర్నూలు, నంద్యాల, అల్లూరి, తూర్పుగోదావరి, మన్యం, అనకాపల్లి, బాపట్ల జిల్లాల్లో నేడు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేశారు. విజయనగరం, చిత్తూరు, శ్రీకాకుళం, కాకినాడ, ప్రకాశం, అన్నమయ్య, కడప, విశాఖపట్నం, శ్రీసత్యసాయి, నెల్లూరు, తిరుపతి, అనంతపురం జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని అంచనా వేశారు.

సంపాదకీయం

# నితీష్ కుమారే ప్రత్యామ్నాయమా

బిహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌యాదవ్ పలు రాష్ట్రాల్లో పర్యటించారు. ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులతో భేటీ అయ్యారు. 2024 ఎన్నికల్లో బీజేపీకి ఎదురు నిలబడేందుకు కలిసి రావాలని కోరారు. పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీతో పాటు తమిళనాడు సీఎం స్టాలిన్‌ని కలిశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతోనూ భేటీ అయ్యారు. ఈ క్రమంలోనే బిహార్‌లోని పట్నాలో విపక్షాల ఐక్యతా సమావేశాన్ని నిర్వహించారు. జేడీయూ, ఆర్‌జేడీతో పాటు దాదాపు 15 పార్టీల కీలక నేతలు ఇందులో పాల్గొన్నారు. ఈ సమావేశంలోని కీలక నిర్ణయం తీసుకున్నట్టు విశ్వసనీయ వర్గాల సమాచారం. 2024 ఎన్నికల వ్యూహాలు రెడీ చేసే బాధ్యతను నితీష్ కుమార్‌కే ఇచ్చినట్టు తెలుస్తోంది. మొత్తంగా ప్రతిపక్ష పార్టీలన్నింటికీ ఆయనే కన్వీనర్‌గా వ్యవహరించనున్నారు. ఈ భేటీలో మమతా బెనర్జీ, రాహుల్ గాంధీ, అరవింద్ కేజ్రీవాల్, హేమంత్ సోరెన్, శరద్ పవార్ పాల్గొన్నారు. అయితే...ఇంత కీలక సమావేశంలో ప్రముఖ నేతలు కనిపించకపోవడం చర్చనీయాంశమైంది. బీజేపీపై యుద్ధం ప్రకటించిన బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ హాజరు కాలేదు. అటు బీఎస్‌పీ అధినేత మాయావతి, ఏఐఎంఐఎం లీడర్ అసదుద్దీన్ ఒవైసీ కూడా రాలేదు. కాంగ్రెస్‌తో కలిసేందుకు బీఆర్‌ఎస్ పెద్దగా ఆసక్తి చూపించడం లేదు.

విపక్షాలు యునిటీగా పోరాటం చేయాలని నితీష్ కుమార్ భావిస్తున్నా...కొన్ని పార్టీల మధ్య సైద్ధాంతిక విభేదాలు తలెత్తుతున్నాయి. వాటిని తీర్చేందుకు నితీష్ గట్టిగానే ప్రయత్నిస్తున్నారు. భేటీ జరిగే ముందు కూడా ఆప్, కాంగ్రెస్ మధ్య మాటల యుద్ధం నడిచింది. కేంద్రం ఢిల్లీలో తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌పై ఈ రెండు పార్టీలు తలోవాదన వినిపించాయి. ఈ ఆర్డినెన్స్ విషయంలో బీజేపీతో కాంగ్రెస్ కుమ్మక్కైందని ఆప్ ఆరోపిస్తోంది. అటు కాంగ్రెస్ మాత్రం ఈ ఆరోపణల్ని కొట్టి పారేస్తోంది. ఒక్క ఆప్ మాత్రమే కాదు. టీఎంసి కూడా కాంగ్రెస్‌ని టార్గెట్ చేసింది. పంచాయత్ ఎన్నికల్లో చెలరేగిన హింసకు కాంగ్రెస్ కారణమని ఆరోపించింది. పంజాబ్‌లో ఆప్ వర్సెస్ కాంగ్రెస్ పోరు నడుస్తోంది. కేరళలో లెఫ్ట్ వర్సెస్ కాంగ్రెస్ ఫైట్ నెలకొంది. ఎలా చూసినా...విపక్షాల మధ్య మైత్రి కుదరడం లేదు. అన్ని పార్టీలు ఏకమై కచ్చితంగా బీజేపీతో పోరాడేందుకు సిద్ధంగా ఉన్నాయని రాహుల్ గాంధీ ప్రకటించారు. అటు ఖర్గే కూడా ఇదే ప్రకటన చేశారు. విపక్షాలను ఒక్కటి చేయడంలో రాహుల్ కీలక పాత్ర పోషిస్తున్నారని స్పష్టం చేశారు. బిహార్‌లో గెలిస్తే దేశాన్ని గెలిచినట్టే అని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు ఖర్గే. పార్టీలతో చిన్న చిన్న విభేదాలున్నప్పటికీ బీజేపీపై పోరాటం చేసేందుకు అందరూ ఒక్కటవ్వాలని పిలుపు నిచ్చారు.

2024 ఏప్రిల్‌లో జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో కేంద్రంలోని బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వాన్ని ఓడించేందుకు దేశంలోని అన్ని బీజేపీయేతర పార్టీలను ఏకతాటిపైకి తీసుకురావడమే ఈ సమావేశం ఉద్దేశం. ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే సహా మమతా బెనర్జీ, అరవింద్ కేజ్రీవాల్, తేజస్వీ యాదవ్, స్టాలిన్, అఖిలేష్ యాదవ్ తదితర ప్రాంతీయ పార్టీల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న అధినేతలు, సీఎంలు ఈ సమావేశంలో పాల్గొంటున్నట్లు ధ్రువీకరించారు. అయితే ఈ కీలక సమావేశంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన ఏ ప్రాంతీయ పార్టీలు పాల్గొనడం లేదు. ఏపీ, టీఎస్‌లో మూడు ప్రధాన ప్రాంతీయ పార్టీలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్‌సీపీ అధికార పార్టీ అయితే, టీడీపీ ప్రధాన ప్రతిపక్షం. తెలంగాణలో అధికార పార్టీ టీఆర్‌ఎస్. ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపైనా, గత టీడీపీ ప్రభుత్వంపైనా అవినీతి, దుష్పరిపాలన ఆరోపణలు చేస్తూ బీజేపీ జాతీయ నేతలు, రాష్ట్ర నేతలు వైఎస్సార్‌సీపీ, టీడీపీలను టార్గెట్ చేస్తున్నప్పటికీ ఏపీలో వైఎస్సార్‌సీపీ, టీడీపీ రెండూ కూడా బీజేపీతో స్నేహ బంధాన్ని కొనసాగించాలని భావిస్తున్నాయి.

మరోవైపు హుజూరాబాద్ ఉపఎన్నిక ముగిసిన తర్వాత రెండేళ్ల క్రితం టీఆర్‌ఎస్ అధినేత, తెలంగాణ సీఎం కేసీఆర్ బీజేపీపై యుద్ధం ప్రకటించారు. అయితే ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో తన కూతురు కవిత పేరు బయటకు రావడంతో కేసీఆర్ ఒక్కసారిగా బీజేపీపై మౌనం వహించారు. ఆ తర్వాత కేసీఆర్ మళ్లీ కాంగ్రెస్ పై విరుచుకుపడటం మొదలు పెట్టారు. ఈ పరిస్థితుల్లో పాట్నా సమావేశానికి దూరంగా ఉండాలని కేసీఆర్ నిర్ణయించుకున్నారు. దీంతో తెలుగు రాష్ట్రాలకు చెందిన మూడు ప్రధాన ప్రాంతీయ పార్టీలలో ఏ ఒక్కటీ జాతీయ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించకపోవడంతో ప్రధాని నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్‌ల ఆగ్రహానికి గురికాకుండా తమ తమ రాష్ట్రాలకే పరిమితమయ్యేందుకు మొగ్గుచూపుతున్నారు. నితీష్ కుమార్ విషయానికొస్తే... ఆయన 2024 ఎన్నికల్లో ప్రధాని రేసులో ఉంటారన్న ప్రచారమూ జరుగుతోంది. దీనిపై ఇంతవరకూ అధికారికంగా ఎలాంటి ప్రకటన అయితే రాలేదు.

# వరిలో స్వల్పకాలిక వంగడాలు సాగుచేయాలి

## మంత్రి నిరంజన్ రెడ్డి



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు : వరిలో స్వల్పకాలిక వంగడాలు సాగుచేయాలి. ఈ వానాకాలంలో సాగు చేయాల్సిన పంటల వివరాలు రైతులకు వ్యవసాయ శాఖ అందజేయాలని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నూతన సచివాలయంలో వాతావరణ పరిస్థితులు, వానాకాలం పంటల సాగు, విత్తనాల లభ్యత, ఎరువుల సరఫరా, ఆయిల్ పామ్ సాగుపై నిర్వహించిన సమీక్షలో మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, ప్రత్యేక కమిషనర్ హన్మంతు కొండిబ, హైదరాబాద్ వాతావరణ శాఖ డైరెక్టర్ డాక్టర్ నాగరత్న, సాగునీటి శాఖ ఎస్ ఈ శ్రీనివాస్, విత్తన సంస్థ ఎండీ కేశవులు, అడిషనల్ డైరెక్టర్ విజయ్ కుమార్ ,ఉద్యాన శాఖ జేడీ సరోజిని తదితరులు హజరయ్యారు. మంత్రి మాట్లాడుతూ వరిలో కూనారం సన్నాలు , కూనారం 1638, బతుకమ్మ, వరంగల్ 962, ఆర్ ఎస్ ఆర్ 21278, ఆర్ ఎస్ ఆర్ 29325, జగిత్యాల 1798, తెలంగాణ సోనా , ఎం టి యూ 1010, జగిత్యాల 24423, ఐ ఆర్ 64, హెచ్ ఎం టి సోనా వంటి స్వల్ప కాలిక వంగడాలను మాత్రమే సాగు చేయాలి. ఈ నెలలో రాబోయే మూడు రోజులు, జులై 2వ వారం నుండి మరియు ఆగస్టు చివరి వరకు సాధారణ వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ వెల్లడించింది. వర్షాలు ఆలస్యం అయినందున క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు పర్యటించి రైతులకు సలహాలు, సూచనలు ఇవ్వాలి. తగినంత తేమ ఉన్నప్పుడే విత్తనాలు నాటుకునేలా రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలి. ముఖ్యంగా తేలికైన నేలలలో వేసే పత్తి 50 నుండి 60 ఎంఎం, బరువు నేలలలో 60 నుండి 75 ఎంఎం వర్షపాతం నమోదవుతేనే విత్తుకోవాలని అన్నారు.

# విస్తరించిన రుతుపవనాలు

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు : నైరుతి రుతుపవనాలు తెలంగాణ రాష్ట్రంలోని మరి కొన్ని భాగాలకు (నిజామాబాద్ వరకు) విస్తరించాయని హైదరాబాద్ లోని వాతావరణ కేంద్రం అధికారులు శుక్రవారం (జూన్ 23) ఓ ప్రకటనలో తెలిపారు. రాగల 1-2 రోజుల్లో తెలంగాణలో అంతటా నైరుతి రుతుపవనాలు విస్తరించే అవకాశం ఉందని చెప్పారు. ఈ రోజు ఆవర్తనం వాయువ్య బంగాళాఖాతం, పరిసరాలలోని ఒడిశా - పశ్చిమ బెంగాల్ తీరాలకు దగ్గరలో సగటు సముద్ర మట్టం నుండి 7.6 కిలో మీటర్ల వరకు కొనసాగుతూ ఎత్తుకి వెళ్లే కొద్దీ నైరుతి దిశగా కొనసాగుతుందని వివరించారు. ఈ వాతావరణ పరిస్థితుల వల్ల రాగల 3 రోజులకు తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు ఈ రోజు చాలా చోట్ల, రేపు, ఎల్లుండి అనేక చోట్ల కురిసే అవకాశం ఉంది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు అక్కడక్కడ వచ్చే అవకాశం ఉంది. ఈ రోజు భారీ వర్షాలు రాష్ట్రంలో అక్కడక్కడ వచ్చే అవకాశం ఉంది. రేపు, ఎల్లుండి భారీ నుండి అతి భారీ వర్షాలు అక్కడక్కడ వచ్చే అవకాశం ఉంది. ఈ రోజు ఉత్తర తెలంగాణ జిల్లాలు, నల్గొండ, సూర్యాపేట, సిద్దిపేట, రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉంది.

రేపు ఎల్లుండి భారీ నుండి అతి భారీ వర్షాలు ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వచ్చే అవకాశం ఉంది."ఆకాశం పాక్షికంగా మేఘావృతంగా ఉంటుంది. సాయంత్రం లేదా రాత్రి సమయంలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉంది.

గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు వరుసగా 39 డిగ్రీలు, 27 డిగ్రీలుగా ఉండే అవకాశం ఉంది. ఉపరితల గాలులు పశ్చిమ దిశ నుంచి గాలి వేగం గంటకు 6 నుంచి 10 కిలో మీటర్ల వేగంతో వీచే అవకాశం ఉంది" అని వెదర్ బులెటిన్‌లో పేర్కొన్నారు. నిన్న గరిష్ఠ ఉష్ణోగ్రత 35 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 24 డిగ్రీలుగా నమోదైంది. గాలిలో తేమ 68 శాతంగా నమోదైంది. నైరుతి రుతు పవనాలు ఆంధ్రప్రదేశ్ అంతటా విస్తరించినట్లు అమరావతి వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. ఉత్తర కోస్తా, దక్షిణ ఒడిశాకు ఆనుకుని బంగాళాఖాతంలో కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం.. రుతుపవనాలు వేగంగా విస్తరించడానికి సాయపడినట్లుగా అధికారులు అంచనా వేశారు. అటు ఉపరితల ఆవర్తనం, ఇటు రుతుపవనాల ప్రభావంతో నేడు, రేపు ఏపీ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ అధికారులు అంచనా వేశారు. పశ్చిమగోదావరి, కోనసీమ, ఎన్టీఆర్, గుంటూరు, ఏలూరు, కృష్ణా, పల్నాడు, కర్నూలు, నంద్యాల, అల్లూరి, తూర్పుగోదావరి, మన్యం, అనకాపల్లి, బాపట్ల జిల్లాల్లో నేడు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేశారు. విజయనగరం, చిత్తూరు, శ్రీకాకుళం, కాకినాడ, ప్రకాశం, అన్నమయ్య, కడప, విశాఖపట్నం, శ్రీసత్యసాయి, నెల్లూరు, తిరుపతి, అనంతపురం జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని అంచనా వేశారు.

# పిల్లలకు మంచి భవిష్యత్ కోసం తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు : తెలంగాణలో స్కూల్స్ పున:ప్రారంభమైన విషయం తెలిసిందే. ఇప్పుడిప్పుడే పాఠశాలల్లో హాజరుశాతం పెరుగుతుంది. ఇప్పటికే విద్యార్థులకు వర్క్ బుక్స్, టెక్ట్ బుక్స్, యూనిఫామ్ దుస్తులు అందజేశారు. ఈ ఏడాది గవర్నమెంట్ స్కూల్ విద్యార్థుల యూనిఫామ్ కూడా మారిపోయింది. అంతేకాదు మరికొన్ని విప్లవాత్మక మార్పులు సైతం తీసుకువచ్చారు. రోజూ ఉదయం 5 నిమిషాలు యోగా లేదా ధ్యానం చేయాలి. ప్రతి వారం 3 నుంచి 5 పిరియడ్లు పిల్లలు ఆటలు ఆడుకునేందుకు కేటాయించాలని విద్యాశాఖ స్పష్టం చేసింది. అంతేకాదు 'నో బ్యాగ్ డే' అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. నెలలో నాలుగవ శనివారం నాడు విద్యార్థులు పుస్తకాల బ్యాగులు రాకుండానే పాఠశాలకు రావొచ్చు.ఈ లెక్కన ఏడాదిలో 10 రోజులు నో బ్యాగ్ డే ఉంటుంది. ఆ రోజున విద్యార్థుల ఆసక్తిని బట్టి.. 28 రకాల కార్యకలాపాలు చేయించవచ్చు. మ్యూజియంలు, చారిత్రక నేపథ్యం ఉన్న ప్రదేశాలు, గ్రామ పంచాయితీలు సందర్శించవచ్చు. మోడల్ ఎలక్షన్స్, మోడల్ అసెంబ్లీ, డూడ్లింగ్, సైన్స్ ప్రయోగాలు వంటి వాటిపై విద్యార్థులు అవగాహన పెంచుకోవచ్చు. ప్రైమరీ కేటగిరీ అంటే.. 1వ, 2వ తరగతి చదివే స్టూడెంట్స్.. ఫ్యామిలీ గురించి మాట్లాడాల్సి ఉంటుంది. కుంటుంబలోని ఒక వ్యక్తిలా యాక్ట్ చేయాల్సి ఉంటుంది. పిల్లల్లో భయం పోయి.. కమ్యూనికేషన్ స్కిల్స్, క్రియేటివిటీ పెరిగేలా ఫ్యామిలీలోని ఒక పర్సన్ స్కెచ్ గీయాల్సి ఉంటుంది.3 నుంచి 5వ క్లాసెస్ చదివే స్టూడెంట్స్.. వివిధ వృత్తుల్లో ఉపయోగించే పనిముట్లను డ్రాయింగ్ గీయాల్సి ఉంటుంది. వారికి నచ్చిన ప్రొఫెషన్ గురించి మాట్లాడాల్సి ఉంటుంది. ఇక 6 నుంచి 10వ తరగతి వరకు చదివే పిల్లలు.. ఫ్యామిలీ బడ్జెట్ గురించి విశ్లేషించాలి. రేషన్ షాపు, పోస్ట్ ఆఫీసు, పలు నిర్మాణ స్థలాలను ఫీల్డ్ విజిట్ చేయాల్సి ఉంటుంది. వీరికి ఇంకా చాలా ఇండోర్, అవుట్ డోర్ యాక్టివిటీస్ ఉంటాయి. ప్రైవమరీ లెవల్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు సంబంధించిన అంశాలపై కూడా అవగాహన కార్యక్రమాలు ఉంటాయి. ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలల్లో వీటిని తప్పనిసరి చేస్తున్నట్లు విద్యాశాఖ తెలిపింది.

## ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

# వ్యాఖ్యలు హేయనీయం

- వెంటనే అతనిపై చర్యలు తీసుకోవాలి
- ముదిరాజ్ సంఘం జేఏసి జైంట్ కన్వినర్ పగడాల
- సుదాకర్ ముదిరాజ్ డిమాండ్

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు :

హుజరాబాద్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి జీఎస్సార్ సోషల్ మీడియాకు సంబంధించిన ఒక రిపోర్టర్ ను బంధించి కిడ్నాప్ చేసి ఇష్టమున్నట్టు కొట్టి చంపుతామని బెదిరించడాన్ని ముదిరాజ్ సంఘం జేఏసి జైంట్ కన్వినర్ పగడాల సుదాకర్ ముదిరాజ్ తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర నాయకులు ముదిరాజ్ అని చెప్తే నీ ముదిరాజులు వచ్చి నా ...అన్ పార్లమేంట్ పదాన్ని వాడి ముదిరాజ్ల ఆత్మా గౌరవాన్ని కిన్చపరిచినాడని ఆగ్రహం వ్యక్తం చేసారు. రాష్ట్రంలో ఉన్న ముదిరాజ్ జాతిని యావత్తు అవమానించిన పాడి కౌశిక్ రెడ్డిని మన ముదిరాజుల సత్తా ఏమిటో చూపించాలని పిలుపునిచ్చారు. పాడి కౌశిక్ రెడ్డి అనే దుర్మార్గుడు తనకు అవకాశం వచ్చిన ప్రతిసారి ముదిరాజులపై తన అక్కస్సును , వ్యతిరేక భావాన్ని వ్యక్తపరచడమే కాకుండా, వారిపై తన అధికారం మదంతో అక్రమ పోలీసు కేసులు బనాయించి వేధించడం పరిపాటుగా మారిందన్నారు.హనుమకొండ జిల్లాలోని జి ఎస్‌ఆర్‌టి వి అనే ఛానల్‌లో పనిచేసే ముదిరాజ్ బిడ్డ అజయ్ నీ కిడ్నాప్ చేసి తనకు అనుకూలంగా టీవీలో ప్రచారం చేయాలని లేకుంటే మీ అంతు చూస్తానని చెప్పి బెదిరించడమే కాకుండా, అతనిపై భౌతికంగా దాడి చేయడం జరిగిందని తెలిపారు. ఈ విషమం పై తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకత్వం వెంటనే స్పందిచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ముదిరాజుల జోలికొస్తే ఎలా ఉంటుందో మీరందరూ వానికి బుద్ధి చెప్పాలని విజ్ఞప్తి చేసారు.

# అమెరికా టూర్ ప్రత్యేకమైనది



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు : మూడు రోజుల అమెరికా పర్య టనను విజయవంతంగా పూర్తి చేసు కున్న ప్రధాని మోదీ.. ఇవాళ ఈజిప్ట్‌కు పయన మయ్యారు. అక్కడ ప్రధాని మోడీ రెండు రోజులపాటు పర్యటిస్తారు. మోదీ రాక కోసం ఈజిప్ట్ ప్రెసిడెంట్ అబ్దుల్ ఫతా ఆసక్తిగా ఎదురుచూస్తు న్నారు. దాదాపుగా మూడు దశాబ్దాల తర్వాత భారత ప్రధాని ఈజిప్టులో పర్యటించడం ఇదే తొలిసారిగా చెబుతు న్నారు. ఈజిప్ట్ చేరుకున్న తర్వాత ప్రధాని మోదీ అక్కడి నాయకులు, ప్రవాస భారతీయులతో వరుసగా భేటీ కానున్నారు. దాదాపు అరగంటపాటు అల్-హకీమ్ మసీదులో గడపనున్నారు. తన ఈజిప్ట్ పర్యటన సందర్భంగా, ప్రధాని మోదీ మొదటి ప్రపంచ యుద్ధంలో ఈజిప్ట్ కోసం అత్యున్నత త్యాగం చేసిన భారతీయ సైనికులకు నివాళులు అర్పిం చేందుకు హెలియోపోలిస్ వార్ గ్రేవ్ స్మశానవాటికను కూడా సందర్శించనున్నారు. ముఖ్యంగా, ఈజిప్ట అధ్యక్షుడు అబ్దెల్ ఫత్తా ఎల్-సిసి ఆహ్వానం మేరకు ఖఓ మోడీ ఈజిప్ట్ సందర్శిస్తు న్నారు. అయితే.. ఈజిప్టు పర్యటనకు ముందు.. అమెరికా పర్యటన విజయవంతంపై ప్రధాని మోడీ కీలక వీడియోను పంచుకున్నారు. "చాలా ప్రత్యేకమైన అమెరికా పర్యటనను ముగించాను.. అక్కడ నేను భారతదేశం-జూం స్నేహానికి ఊపందుకునే ఉద్దేశ్యంతో అనేక కార్యక్రమాలు.. ప్రముఖులతో పలు సమావేశాల్లో పాల్గొన్నారు. రాబోయే తరాలకు మంచి భవిష్యత్తును అందించడానికి.. మంచి ప్రదేశంగా మార్చడానికి మన దేశాలు కలిసి పనిచేస్తాయి" ప్రధాన మంత్రి అని మోదీ ట్వీట్‌లో పేర్కొన్నారు.కాగా, అంతకముందు వాషింగ్టన్‌లోని రీగన్ సెంటర్‌లో ప్రవాస భారతీయులను ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు. రీగన్ సెంటర్‌కు చేరుకున్న ప్రధాని మోదీకి విదేశీ భారతీయులు ఘనస్వాగతం పలికారు..ఆ ఆడిటోరియం మొత్తం భారత్ మాతాకీ జై నినాదాలతో మారుమోగింది. దీని తర్వాత ప్రముఖ సింగర్ మేరీ మిల్బెన్ భారతదేశ జాతీయ గీతాన్ని ఆలపించారు. 'భారతదేశ అభివృద్ధిలో ఎన్నారైల పాత్ర' అనే అంశంపై ఎన్నారైలను ఉద్దేశించి ప్రధాని మోదీ మాట్లాడుతూ.. మీరు ఈ హాలులో భారతదేశం పూర్తి చిత్రాన్ని రూపొందించారన్నారు. అమెరికాలో 'మినీ ఇండియా'పుట్టుకొచ్చిందనీ, ఇక్కడ'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్' చిత్రాన్ని ప్రదర్శించినందుకు మీ అందరినీ అభినందిస్తున్నానన్నారు మోదీ. ఈ కొత్త ప్రయాణం మేక్ ఇన్ ఇండియా, మేక్ ఫర్ ది వరల్డ్ కోసం గొప్ప సహకారమన్నారు.

